


APTEL/2015/65279

V న్యూస్
మన ఊరు - మన వార్తలు
తెలుగు దినపత్రిక

e-mail : vnewsmachilipatnam@gmail.com
e-mail : vnewsindia@gmail.com

Postal Reg.No. MPM/L22/VNEWS/22-24




సంపుటి :9 సంచిక : 202 మచిలీపట్నం, విజయవాడ, కాకినాడ, గుంటూరు, ఖమ్మం, వైఎస్ఆర్ కడప, ఒంగోలు, పొట్టి శ్రీరాములు నెల్లూరు 27-12-2022 మంగళవారం పేజీలు :4 వెల : రూ.3/-




# సమగ్ర భూసర్వేను వేగవంతం చేయండి: సీఎం జగన్

**అమరావతి :** రాష్ట్రంలో చేపట్టిన సమగ్ర భూసర్వే ప్రక్రియను మరింత వేగవంతంగా చేపట్టాలని అధికారులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆదేశించారు. భూముల రీ-సర్వే అత్యంత ప్రతిష్ఠాత్మక కార్యక్రమమని.. సర్వే కచ్చితంగా నాణ్యతతో జరగాలని నిర్దేశించారు. వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకంపై సీఎం జగన్ ఇవాళ సమీక్షించారు. కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, సీఎస్ జవహర్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. దాదాపు వందేళ్ల తర్వాత మరలా భూసర్వే చేస్తున్నామని వాటి ఫలాలు కచ్చితంగా ప్రజలకు అందాలన్నారు. తొలి విడతలో సర్వే పూర్తయిన 2 వేల గ్రామాలకు సంబంధించి భూహక్కు పత్రాలు అందించే కార్యక్రమాన్ని జనవరి నాటికి పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. తొలి విడతలో 19వేల భూవివాదాలను పరిష్కారమయ్యాయని.. ఫలితంగా ప్రజలకు రూ.37.57 కోట్ల మేర ఆదా అయ్యిందని అధికారులు సీఎంకు వెల్లడించారు. మరో 2వేల గ్రామాల్లో రీసర్వే ప్రక్రియకు సంబంధించి కార్యాచరణ ప్రణాళికను వివరించారు. 2023 ఫిబ్రవరి 15 నాటికి సర్వే పూర్తి చేస్తామని.. అదే నెల చివరికల్లా భూహక్కు పత్రాలను కూడా అందజేస్తామని వెల్లడించారు. సమగ్ర సర్వే కార్యక్రమం సకాలంలో పూర్తి చేయడానికి అవసరమైన సిబ్బంది కొరత లేకుండా చూసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు.హో

### ఖాళీలుంటే భర్తీ చేయండి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామ, వార్డు సచివాలయాల్లో కావల్సినంత మంది సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ ఆదేశించారు. దీని కోసం సచివాలయాన్ని యూనిట్‌గా తీసుకోవాలని, ఖాళీలున్న చోట వెంటనే నియామకాలు చేపట్టాలన్నారు. 22ఏ సమస్య పరిష్కరించి హక్కు పత్రాలు అందజేసిన లబ్ధిదారులకు లేఖలు రాయాలని అధికారులకు సీఎం ఆదేశించారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించి వారికి జరిగిన మేలును తెలియజేసేలా.. లబ్ధి పొందిన ప్రతి వారికి వ్యక్తిగతంగా లేఖ రాయాలన్నారు. సర్వే రాళ్లపైనా సీఎంకు అధికారులు వివరాలు అందించారు. సర్వే రాళ్ల ఉత్పత్తి వేగం పెంచాలని, సమగ్ర భూసర్వే ప్రక్రియను మరింత వేగవంతంగా చేపట్టాలని సీఎం ఆదేశించారు. భూగర్భ గనుల శాఖ అధికారులు సర్వే రాళ్ల ఉత్పత్తి పెరిగేలా అదనపు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. మార్చి కల్లా సర్వేకు అవసరమైన రాళ్లు సిద్ధంగా ఉంచుతామని అధికారులు తెలిపారు. ఇందుకోసం అవసరమైన ప్రొడక్షన్ కెపాసిటీని మైనింగ్ శాఖ పెంచుకోవాలని, ఇందులో ఎలాంటి జాప్యానికి తావుండరాదని సీఎం జగన్ అధికారులకు సూచించారు.




## కరోనా ఎఫెక్ట్‌తో కర్ణాటకలో మాస్కు తప్పనిసరి

**బెంగుళూరు:** చైనా, జపాన్ సహా పలు ప్రపంచ దేశాల్లో కరోనా వైరస్ మళ్లీ విజృంభిస్తుండటంతో భారత్ అప్రమత్తమైంది. ఇప్పటికే రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలను అప్రమత్తం చేసిన కేంద్ర ప్రభుత్వం.. వైద్య రంగం సన్నద్ధతపై మంగళవారం మాక్‌డ్రిల్ నిర్వహించాలని సూచించిన విషయం తెలిసిందే. విదేశాల నుంచి వస్తోన్న ప్రయాణికులకు ఆర్‌టీపీసీఆర్ పరీక్షలు తప్పనిసరి చేయడంతో పలు ఎయిర్‌పోర్టుల్లో పాజిటివ్ కేసులు వెలుగుచూస్తున్నాయి. దీంతో వారి కాంటాక్టులను ట్రేస్ చేస్తున్నారు. కరోనా మరోసారి కలకలం రేపుతున్న నేపథ్యంలో వివిధ రాష్ట్రాల్లో పరిస్థితి, తీసుకొంటున్నారు. కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మాస్కును తప్పనిసరి చేస్తున్నట్టు వెల్లడించింది. సినిమా థియేటర్లు, పాఠశాలలు, కళాశాలల్లో మాస్కులు తప్పనిసరి చేసింది. న్యూఇయర్ వేడుకల్లో పబ్‌లు, రెస్టారంట్లు, బార్లలో మాస్కు తప్పనిసరిగా ధరించాల్సిందేనని కర్ణాటక ఆరోగ్యశాఖ మంత్రి సుధాకర్ వెల్లడించారు. నూతన సంవత్సర వేడుకలకు అర్ధరాత్రి 1గంట వరకే అనుమతి ఉంటుందన్నారు. కరోనా వల్ల ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని.. ముందు జాగ్రత్తలు పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## చైనాలో కొవిడ్ విలయం.. శ్మశానాల వద్ద మృతదేహాలతో బారులు..?

**బీజింగ్** : చైనాలో కరోనా మారణహోమం సృష్టిస్తోంది. నిత్యం వేల మంది కొవిడ్ కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారని వార్తలు అంతర్జాతీయ మీడియాలో వస్తున్నా గత వారం రోజుల్లో కేవలం ఒకే ఒక్క మరణం చోటుచేసుందని చైనా ప్రకటించడం గమనార్హం. ఈ క్రమంలో శ్మశానాల వద్ద భయానక పరిస్థితులు ఉన్నాయని.. మృతదేహాలతో కుటుంబీకులు బారులు తీరిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. చైనాలో కొవిడ్ మరణాల పరిస్థితిని తెలియజేస్తూ అమెరికాకు చెందిన ప్రముఖ అంటువ్యాధుల నిపుణుడు ఎరిక్ ఫీగల్ డింగ్ షేర్ చేసిన వీడియోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి.

చైనాలో కరోనా వైరస్ తీవ్రతపై ఆయన వరుస ట్వీట్‌లలో వివరించారు. 'మృతదేహాలతో శ్మశానాల వద్ద బారులు తీరిన కుటుంబీకులు.. గంటలపాటు వేచిచూస్తున్న దారుణహోపరిస్థితి. మరోవైపు ఆస్పత్రి మార్చురీలు నిండిపోయి.. కారిడార్లలోనే వరుసగా పెట్టిన మృతదేహాలు కనిపిస్తున్నాయ్' అని పేర్కొంటూ



అందుకు సంబంధించిన వీడియోలను షేర్ చేశారు. వచ్చే ఏడాది చివరి నాటికి అక్కడ 20లక్షల కొవిడ్ మరణాలు సంభవించవచ్చనే అంచనాలకు తాజా పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇక ప్రతి నగరంలో రోజువారీ కొవిడ్ కేసుల సంఖ్య లక్షల్లో ఉంటోందని చెబుతున్నాయి.

కొవిడ్‌కు సంబంధించిన సమాచారం ఇలా బయటకు వస్తుంటే.. చైనా అధికారిక లెక్కలు మాత్రం ఇందుకు భిన్నంగా ఉన్నాయి. జీరో కొవిడ్ ఆంక్షలు ఎత్తివేసిన డిసెంబర్ 7 తర్వాత కేవలం ఏడుగురు మాత్రమే కొవిడ్‌తో మరణించారని అధికారికంగా వెల్లడించింది. ఇలా గత మూడేళ్ల నుంచి ఇప్పటివరకు మొత్తంగా 5241 మంది మాత్రమే చనిపోయినట్లు పేర్కొనడం గమనార్హం. ఇలా మరణాల సంఖ్యను గణించకపోవడం, తక్కువ చేసి చూపడం పట్ల ఇటీవల ఆందోళన వ్యక్తం చేసిన ప్రపంచ ఆరోగ్య సంస్థ.. కచ్చితమైన సమాచారం ఇవ్వాలంటూ చైనాకు సూచించింది.

## శ్రీశైలంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రత్యేక పూజలు


**శ్రీశైలం:** నంద్యాల జిల్లా శ్రీశైలంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పర్యటన కొనసాగుతోంది. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో శ్రీశైలం చేరుకున్న రాష్ట్రపతికి ఏపీ మంత్రులు కొట్టు సత్యనారాయణ, బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్రపతి శ్రీశైలం ప్రధానాలయం వద్దకు చేరుకున్నారు. అక్కడ ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం రత్నగర్భ గణపతి స్వామిని ద్రౌపదీ ముర్ము దర్శించుకున్నారు.



అనంతరం భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను రాష్ట్రపతి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భ్రమరాంబ అమ్మవారికి కుంకుమార్చన చేశారు. మల్లికా గుండంలో ప్రతిబింబించే ఆలయ విమాన గోపురాన్ని ద్రౌపదీ ముర్ము దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు రాష్ట్రపతికి వేదాశీర్వచనం పలికి తీర్థప్రసాదాలను అందజేశారు.

## ఏపీ ఇంటర్మీడియట్ పరీక్షల షెడ్యూల్ విడుదల

**అమరావతి :** ఏపీలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల షెడ్యూల్ ఖరారైంది. పరీక్ష తేదీలను ఇంటర్ బోర్డు ప్రకటించింది. మార్చి 15 నుంచి ఏప్రిల్ 4 వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపింది. మార్చి 15న ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రారంభంకాగా.. మార్చి 16 నుంచి ద్వితీయ ఏడాది



పరీక్షలు మొదలుకానున్నాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు పేర్కొంది. ఫిబ్రవరి 22న ఎతిక్స్, హ్యూమన్ వాల్యూస్ పరీక్ష, ఫిబ్రవరి 24న పర్యావరణ పరీక్ష నిర్వహించనున్నారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఏప్రిల్ 15 నుంచి 25 వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తామని బోర్డు అధికారులు పేర్కొన్నారు.

## మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాలను కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించండి : ఉద్ధవ్ ఠాక్రే

**నాగ్‌పూర్ :** కర్ణాటక, మహారాష్ట్ర మధ్య హౌ సరిహద్దు వివాదం కొనసాగుతూనే ఉంది. విపక్షాలతోపాటు రెండు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న భాజపా నేతలూ ఎవరికి వారే ప్రకటనలు చేస్తున్నారు. ఈ క్రమంలో మహారాష్ట్ర-కర్ణాటక సరిహద్దులో వివాదాస్పదంగా మారిన ప్రదేశాలను కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించాలని శివసేన (యూబీటీ) నేత, మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే డిమాండ్ చేశారు. అక్కడి శాసన మండలిలో మాట్లాడిన ఆయన.. ఇది కేవలం భాష, సరిహద్దు వివాదం మాత్రమే కాదని, మానవత్వానికి సంబంధించిన అంశమని పేర్కొన్నారు.



సరిహద్దు ప్రాంతంలో మరాఠీహౌమాట్లాడే వారు ఎన్నో తరాలుగా నివసిస్తున్నారని.. వారి భాష, జీవన విధానం మరాఠీనేనని ఉద్ధవ్ ఠాక్రే వివరించారు. ఈ అంశం సుప్రీం కోర్టులో ఉన్నందున.. కర్ణాటక ఆక్రమిత మహారాష్ట్రను కేంద్ర ప్రభుత్వం కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించాలన్నారు. ఈ విషయంపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే ఇప్పటివరకు ఒక్క ప్రకటన కూడా చేయలేదని ప్రశ్నించిన ఆయన.. రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని తెలియజేయాలని డిమాండ్ చేశారు.

శీతాకాల సమావేశాల్లో భాగంగా మహారాష్ట్ర ఉభయ సభల్లో సరిహద్దు వివాదంపై అధికార, ప్రతిపక్షాల మధ్య వాడీవేడీ చర్చ జరుగుతోంది. ఇప్పటికే కర్ణాటక అసెంబ్లీ దీనిపై తీర్మానం చేసిన నేపథ్యంలో మహారాష్ట్ర ప్రభుత్వం ఎందుకు తీర్మానం చేయలేకపోతోందని విపక్ష నేత అజిత్ పవార్ ప్రశ్నించారు. కర్ణాటక ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు మహారాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశాయన్నారు.

### అంగుళం భూమినీ వదులుకోం

సరిహద్దు వివాదంపై స్పందించిన మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్.. అంగుళం భూమి కోసమైనా రాష్ట్ర ప్రభుత్వం పోరాటం చేస్తుందన్నారు. అసెంబ్లీలో మాట్లాడిన ఫడణవీస్.. కర్ణాటకలో ఉన్న మరాఠీ మాట్లాడే వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలాహౌకృషి చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే దిల్లీ పర్యటనలో ఉన్నందున తీర్మానాన్ని ప్రవేశపెట్టలేకపోయామని.. త్వరలోనే దీనిపై నిర్ణయం తీసుకుంటామని ఫడణవీస్ వివరించారు.

## తిరుమలలో జనవరి 2 నుంచి వైకుంఠద్వార దర్శనం: సింఘాల్

**తిరుమల :** కలియుగ వైకుంఠంగా పేరొందిన తిరుమలలో జనవరి 2 నుంచి 11 వరకు భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించాలని తితిదే నిర్ణయించింది. దర్శన టికెట్లు, టోకెన్లు ఉన్న భక్తులకే వైకుంఠ ద్వార దర్శనానికి అనుమతిస్తామని సీనియర్ ఐఏఎస్ అధికారి అనిల్‌కుమార్ సింఘాల్ వెల్లడించారు. వైకుంఠ ద్వారదర్శన ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.



భక్తుల సౌకర్యార్థం తిరుపతిలోని 9 చోట్ల జనవరి 1న సర్వదర్శన టోకెన్లు జారీ చేయనున్నట్లు తెలిపారు. రోజుకు 50 వేల చొప్పున 10 రోజులకు 5 లక్షల టోకెన్లు జారీ చేస్తామన్నారు. 10 రోజుల కోటా పూర్తయ్యేంత వరకు నిరంతరాయంగా టోకెన్లు ఇస్తామన్నారు. అలిపిరిలోని భూదేవి కాంప్లెక్స్, రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న విష్ణు నివాసం, రైల్వేస్టేషన్ వెనకున్న 2, 3 సత్రాలు, ఆర్టీసీ బస్టాండు ఎదురుగా ఉన్న శ్రీనివాసం కాంప్లెక్స్, ఇందిరా మైదానం, జీవకోన జిల్లా పరిషత్ హైస్కూల్, భైరాగి పట్టెడలోని రామానాయుడు మున్సిపల్ హైస్కూల్, ఎంఆర్ పల్లి జడ్‌పి హైస్కూల్, రామచంద్ర పుష్కరిణి వద్ద ఏర్పాటు చేస్తున్న కౌంటర్లలో టోకెన్లు ఇస్తామన్నారు.

సర్వదర్శనం టోకెన్లు పొందిన భక్తులు తిరుమలలోని కృష్ణతేజ విశ్రాంతి గృహం వద్ద రిపోర్టు చేయాలని సింఘాల్ కోరారు. భక్తులు తితిదే వెబ్‌సైట్, ఎస్వీబీసీ, ఇతర మాధ్యమాల ద్వారా టికెట్ల లభ్యతను ముందే తెలుసుకుని తిరుమల ప్రయాణాన్ని ఖరారు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భక్తులు ముందుగానే వచ్చి క్యూలైన్లలో నిరీక్షించకుండా టోకెన్‌పై తమకు కేటాయించిన ప్రాంతానికి నిర్దేశించిన సమయానికి మాత్రమే రావాలని కోరారు. ఈవో వెంట అదనపు ఈవో వీరబ్రహ్మం, నరసింహ కిషోర్, ఎస్వీబీసీ సీఈవో షణ్ముఖ్ కుమార్, చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, ఎస్ఇ-2 జగదీశ్వర్‌రెడ్డి, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శ్రీదేవి తదితరులు ఉన్నారు.

# ఏమో... గుర్రం ఎగురా వచ్చు

కథతో మొదలెట్టుకుందాం. ఒక మోసగాడు కొయ్యగుర్రాన్ని రాజాస్థానానికి పట్టుకుని వచ్చి 'రాజా.. ఈ గుర్రం ఎగురుతుంది. పదివేల వరహాలకు అమ్ముతాను' అంటాడు. ఎగిరే గుర్రాన్ని ఎవరు వద్దనుకుంటారు? 'ఎగరకపోతేనో?' అంటాడు రాజు. 'ఎగురుతుంది రాజా. పున్నమిరోజు వెన్నెల రాత్రి ధవళ వస్త్రాలు ధరించి అధిరోహించు. ముల్లోకాలు తిప్పి తెస్తుంది' అంటాడు. పదివేల వరహాలు మోసగాడికి దక్కాయి. పున్నమి వచ్చింది. వెన్నెల రాత్రి వచ్చింది. ధవళ వస్త్రాలతో రాజు గుర్రం ఎక్కాడు. గుర్రం కదల్లేదు. మెదల్లేదు. ముఖం జేవురించిన రాజు 'వాడి తల ఉత్తరించండి' అన్నాడు భటులతో. భటులు వెళ్లి మోసగాణ్ణి పట్టుకొని వస్తే వాడు దబ్బున కాళ్ల మీద పడి 'రాజా... ఎక్కడో పొరపాటు జరిగింది. ఆరు నెలలు సమయం ఇవ్వండి. ఈలోపు గుర్రం ఎగరకపోతే అప్పుడు నన్ను ఉరి తీయండి' అన్నాడు. రాజు నెమ్మదించాడు. మోసగాణ్ణి మరోమారు నమ్మి చెరసాలకు పంపాడు.

చెరసాలలో సీనియర్ ఖైదీ ఈ మోసగాణ్ణి చూసి 'ఒరే... ఎలాగూ గుర్రం ఎగరదు. నీ తల తెగిపడకా తప్పదు. ఈ ఆరునెలల సమయం ఎందుకు అడిగావు?' అంటాడు. దానికి మోసగాడు 'ఏమో ఎవరు చూడొచ్చారు. ఈ ఆరు నెలల్లో ఏమైనా జరగొచ్చు. రాజు నన్ను క్షమించవచ్చు. లేదా జబ్బు పడవచ్చు. గుండాగి చావొచ్చు. ఏమో... ఆరు నెలల్లో శత్రురాజు ఈ దేశం మీదకు దండెత్తి ఆక్రమించవచ్చు. ఏమో... వరదలు ముంచెత్తి ఈ చెరసాల గోడలను బద్దలు కొట్టవచ్చు.

ఏమో... ఇవన్నీ జరగకపోతే కనీసం గుర్రం ఎగురా వచ్చు' అంటాడు. ఆశ అంటే అది. కాలం మీద ఆశ. కాలం భవిష్యత్తులో మొదలయ్యి వర్తమానంలోకి వచ్చి గతంలోకి జారుకుంటుంది. మనకు గతం మాత్రమే తెలుసు. వర్తమానం సంభవిస్తూ ఉండగా అంచనా ఉండదు. భవిష్యత్తు ఆచూకీ తెలియదు. కాలం హాయిగా గడవాలని ఏ మనిషైనా కోరుకుంటాడు. హాయిగా గడవడం కోసం శ్రమ పడతాడు. హాయిగా గడవదేమోనని భయపడతాడు.

'రోజులన్నీ ఒక్కలాగే ఉండవు' అని కలవరపడే మనిషే 'రోజులన్నీ ఒక్కలాగే ఉంటాయా ఏంటి' అని ఏదో ఒక గుడ్డి నమ్మకం కాలం మీద పెట్టుకుంటాడు. ఇదేమీ తెలియని కాలం అవిశ్రాంతంగా ఉద్భవిస్తూ, జనిస్తూ, సకల ప్రాణికోటికి సమంగా బట్వారా అవుతూ, రెప్పపాటు నుంచి మన్వంతరాల వరకూ జరిగే ఘటనలను తనలో లీనం చేసుకుంటూ ముందుకు సాగిపోతుంటుంది. కాలం ముందుకే సాగగలగడం మనిషి అదృష్టం. టైమ్ మిషన్ ఎక్కి వెనక్కు వెళ్ళాలని అనుకుంటాడుగాని వెనక్కు వెళితే ఏముంటుంది? గుప్తుల స్వర్ణయుగంలో కూడా దోమలు ఉంటాయి. మశూచి ఉండే ఉంటుంది.

'గత కాలము మేలు వచ్చు కాలము కంటెన్' అని మనిషి అనుకుంటాడు గానీ గత కాలం పట్ల అసంతృప్తే మనిషిని ముందుకు నడిపించేది. గత కాలపు అనుభవాలలోని లోటును గ్రహించడం వల్లే మనిషి భవిష్యత్తు ఆవిష్కరణలు చేసేది. గతంలో రాజు గారికి రాచకురుపు వస్తే రాకుమారుడు గుర్రం తీసుకుని విరుగుడు ఆకుల కోసం వేయి యోజనాలు ప్రయాణించాల్సి వచ్చేది. ఇవాళ బంజారా హిల్స్‌లో అడుగుకొక కేన్సర్ హాస్పిటల్ ఉంది. గతంలో నలభై, నలభై ఐదేళ్లకు మనిషి పుటుక్కుమనేవాడు.

ఇవాళ షుగర్, బిపిలను మేనేజ్ చేసుకుంటూ అతి సులభంగా ఎనభై ఏళ్లు జీవిస్తూ ఉన్నాడు. పాలకుల, శ్రీమంతుల, నగర పెద్దల పిల్లలకు మాత్రమే పరిమితమైన గురుకుల విద్య నేడు సకల వర్గాలకు మిడ్ డే మీల్స్ విత్ బాయిల్డ్ ఎగ్ దొరుకుతూ ఉంది. గతం లోపాలను చెరిపేసుకుంటూ కాలాన్ని సరిదిద్దుకుంటూ మనిషి ముందుకు సాగడం వల్ల జరిగే మేళు ఇవి.

మరి గత కాలాన్ని ఎందుకు గౌరవించాలి? విలువలకు. వెర్రిబాగులతనానికి. అకలుషితానికి. రుచికి. పరిమళానికి. బాంధవ్యాలకు. ఆపేక్షలకు. నిజాయితీకి. నిరాడంబరతకు. బాగా బతకాలని భవిష్యత్తు మీద ఆశ పెట్టుకునే మనిషి ఇవి లేకుండా బాగా బతకలేడు. ఏ మంచిని వదలుకుని ఏ చెడును ముందుకు తీసుకెళుతున్నావన్న కాల అప్రమత్తత మనిషికి ఉండాలి.

గతాన్ని లోడి, దాని గాయాలను కెలికి, అందులోని చెడు ఘటనలు వెలికి తీసి వాటిని ఎవరో ఒకరి ద్వేషానికి ఉపయోగిస్తూ, గతంలోని ఫలానా కారణం వల్ల భవిష్యత్తులో ఫలానా వారికి గుణపాఠం చెప్పాలి అని ప్రచారం చేస్తూ ఉంటే కనుక రాబోయే కాలం గడ్డుకాలమే అవుతుంది. గతంలోని ద్వేషం వద్దు. గతంలోని యుద్ధం వద్దు. గతంలోని దోపిడి వద్దు. గతంలోని ఎక్స్‌ప్లాయిటేషన్ వద్దు. గతంలోని పాపాలను భవిష్యత్తులో కడుక్కోవడానికి మాత్రమే మనిషి కాలాన్ని వారధి చేసుకోవాలి.

కొత్త సంవత్సరం వచ్చిన ప్రతిసారి మనిషి కాలం మీద ఆశ పెట్టుకునే వెల్‌కమ్ చెబుతాడు. గతం గతః అనుకుంటాడు. ఇకపై మంచి జరగాలని సగటు మనసుతో కోరుకుంటాడు. పాత బాధలను తలువనివ్వని కొత్త కాలం కోసం ప్రార్థనలు చేస్తాడు. కాని ప్రజల మంచికాలం పాలకుల గుప్పిట్లో ఉంది. ఒక ఫైల్ మీద బాధ్యత లేని సంతకం, అమానవీయ చట్టం, తప్పుడు నిర్ణయం ప్రజలకు చేటుకాలం తెస్తుంది.

'తమకు మాత్రమే మంచి కాలం ఉండాలని' పాలకులు ప్రజలకు చెడుకాలం తెచ్చి పెట్టినంత కాలం మన టైము బాగుంటుందని, బాగు పడుతుందని ఆశ పెట్టుకోవడం వృథా. మన కాలం బాగుండాలంటే పాలకులను జాగ్రత్తగా ఎంచుకోవాలి. పాలనా వ్యవస్థలను హెచ్చరించగలగాలి. పరిపాలనను సరిదిద్దడానికి గట్టిగా నిలబడాలి. మన నొసటి కాలాన్ని మనవే రానుకోవాలి. 2023లో అలా జరుగుతుందని ఆశిద్దాం. ఏమో... గుర్రం ఎగురా వచ్చు. హ్యాపీ న్యూ ఇయర్.

# వైకాపా నాయకులు లోకల్ శ్రీను టిప్పర్, ట్రాక్టర్లను సీజ్ చేసిన తహశిల్దార్

**(విన్యూస్-మచిలీపట్నం):** మచిలీపట్నంనకు చెందిన వైకాపా నాయకులు లోకల్ శ్రీనుకు చెందిన టిప్పర్, ట్రాక్టర్‌ను మచిలీపట్నం రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. ఇసుక డంప్ చేసి ట్రాక్టర్ల ద్వారా విక్రయిస్తున్నారనే ఆరోపణలపై రెవెన్యూ అధికారులు వాటిని సోమవారం సీజ్ చేశారు.

**ఎంపి వర్గంవైపు లోకల్..!**

వైకాపాలో ఉన్న లోకల్ శ్రీను ఇటీవల ఎంపి బాలశౌరి వర్గం వైపు మళ్లాడు. తెలుగుదేశం నుంచి వైకాపాలోకి వచ్చిన నాటి నుంచి పార్టీ కోసం అహర్నిశలు కృషి చేశాడు. నాయకుడు గెలిచినా ఆయనకు పదవి దక్కినా తనకు సముచిత స్దానం దక్కకపోవడం, ఎటువంటి ప్రాధాన్యత లేకపోవడంతో పాటు తనకు గుండె నొప్పి వచ్చినప్పుడు కనీసం నాయకుడుగాని ఆయన కుమారుడు గాని వచ్చి పరామర్శించిన పాపాన పోకపోవడంతో




విసుగుచెందిన లోకల్ శ్రీను ఎంపి బాలశౌరి వైపు అడుగులు వేశాడని ఆయన అనుచరులు చెబుతున్నారు. దీంతో ఇది గిట్టని బాబులు లోకల్ శ్రీనుపై కక్ష తీర్చుకునే పనిలో పడ్డారని ఆయన అనుచరులు ఆరోపిస్తున్నారు. తొలుత నగరంలో కటిట్ట ఫ్లెక్సీలను చించేసి పైశాచిక ఆనందం పొందారని నేడు ట్రాక్టర్, టిప్పర్ సీజ్ చేసి జబ్బలు చరుచుకుంటున్నారని లోకల్ బాయ్స్ పేర్కొంటున్నారు. టిప్పర్ ఇసుకకు అన్ని బిల్లులు ఉన్నాయని ఇల్లు నిర్మించుకునే రోడ్డు పదడుగుల రోడ్డే కావడంతో ఆ రోడ్డులో ట్రాక్టర్ మాత్రమే వెళ్తుందని వారు చెబుతున్నారు. అయినా రెవెన్యూ అధికారులు బాబు ఆదేశాలతో దాడులు చేసి టిప్పర్, ట్రాక్టర్ సీజ్ చేశారని లోకల్ శ్రీను వర్గీయులు చెబుతున్నారు. తన దగ్గర ఉన్న వారు వెళ్లకుండా చూసుకోవాల్సింది పోయి వెళ్లిపోయినాక వేధింపులకు పాల్పడటం రాజకీయాల్లో సరైన పద్ధతి కాదని లోకల్ వర్గీయులు అభిప్రాయపడుతున్నారు. అమ్మ పెట్టదు అడుక్కు తిననివ్వదు అన్న చందాన ఉందని వారు వాపోతున్నారు. నగరంలో అనేక ప్రాంతాల్లో ఇసుక డంప్‌లు ఉన్నాయని, అనేక మంది ఇసుక విక్రయాలు చేస్తున్నారని వారందరిపై తహశిల్దార్‌గాని అధికారులు గాని చర్యలు చేపడతారా అని లోకల్ బాయ్స్ ప్రశ్నిస్తున్నారు. ఇక ఈ వివాదం ఎటువైపు దారితీస్తుందో వేచి చూడాల్సి ఉంది.

# నెల్లూరు నగరంలో హెూండా బింగ్ వింగ్ షోరూంను ప్రారంభించిన కాకాణి

**(విన్యూస్, నెల్లూరు):** నెల్లూరు నగరంలో శ్రీ షిర్డీ షా హెూండా గ్రూప్ ఆధ్వర్యంలో "హెూండా బిగ్ వింగ్" బైక్ షోరూమ్ ను రాజ్యసభ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నెల్లూరు పార్లమెంటు సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి తో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ మరియు సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మాత్యులు



శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రారంభించారు. ఆటోమొబైల్ రంగంలో విశేష అనుభవమున్న శ్రీ షిర్డీ షా హెూండా గ్రూప్ యాజమాన్య ప్రతినిధులైన కొండ బలరాం రెడ్డి , కొండా నిరంజన్ కొండ ఈశ్వర్ కి నూతన బైక్ షోరూం ప్రారంభిస్తున్న సందర్భంగా మంత్రి కాకాణి.అభినందనలు తెలియజేసారు.హెూ మంత్రి కాకాణి చేతుల మీదుగా నూతనంగా వాహనాలను కొనుగోలు చేసిన వినియోగదారులకు బైక్ లను అందజేయడం జరిగింది.కార్యక్రమానికి వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి , స్థానిక ప్రజాప్రతినిధులు, నగరానికి చెందిన పలువురు ప్రముఖులు తదితరులు హాజరయ్యారు.

# మాతాశిశు మరణాలు నమోదుకాని జిల్లాగా తీర్చిదిద్దడంలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు

## - హై రిస్క్ గర్భిణీ స్త్రీలపై ప్రత్యేక దృష్టి సారించాలి

## - జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

**(విన్యూస్, విజయవాడ):** మాతాశిశు మరణాలు నమోదుకాని జిల్లాగా తీర్చిదిద్దడంలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు హై రిస్క్ గర్భిణీ స్త్రీలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు అన్నారు.

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మాతాశిశు సంరక్షణ కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో జీరో మాతృ మరణల నివారణ లో భాగంగా రూపొందించిన హై రిస్క్ గర్భిణీ స్త్రీల రిఫెరల్ పుస్తకాలను కలెక్టర్ ఢిల్లీరావు, జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్, డిప్యూటీ కలెక్టర్ జ్యోతి సురేఖ ఆవిష్కరించారు . ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ మాతా శిశు మరణాలను నివారించేందుకు గర్బీణీలో ప్రమాద లక్షణాలు ఎక్కువ కలవారిని (హై రిస్క్ ) ముందుగా గుర్తించి వారిని ప్రసవానికి ముందుగానే దగ్గరలో వున్న మాతా శిశు నిపుణులు కలిగిన ఆసుపత్రులుకు తరలించే పక్రియలోభాగంగా హెరిస్క్ గర్బీణీ తరలింపు రిజిస్టర్లు ఉపయోగపడతాయన్నారు. మాతా శిశు సంరక్షణ లో జిల్లాను ప్రధమ స్థానంలో నిలపాలని, మాతృ మరణాలు సంభవించని జిల్లాగా ఉండేలా కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. ప్రమాదకర లక్షణాలు కలిగిన గర్భిణీ లను ముందుగానే గుర్తించి తగిన



కార్యాచరణ ద్వారా సుఖ ప్రసవం అయ్యేలా చర్యలు తీసుకోవాలని తద్వారా తల్లి బిడ్డ ఆరోగ్య సంరక్షణకు దోహద పడవచ్చునని కలెక్టర్ పిలుపునిచ్చారు. హెరిస్క్ గర్బీణీ స్త్రీల ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని వారిలో రక్త హీనత, పోషకాహార లోపాలను నివారించాలన్నారు. వైద్య ఆరోగ్య సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులను ఖర్చు చేస్తున్నదని అయినప్పటికీ అక్కడక్కడా మాతా శిశు మరణాలు సంభవించడం దురదృష్టకరమని కలెక్టర్ అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు సమన్వయంతో మరణాల నివారణకు ముందస్తు ప్రణాళికతో హై రిస్క్ గర్భిణీస్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఢిల్లీరావు అన్నారు.

రిజిస్టర్ పుస్తకాల విడుదల కార్యక్రమంలో మెప్మా పీడీ జె. సునీత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా.యం.సుహాసిని, జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ జె.ఉషారాణి, డి.సి.హెచ్.ఎస్ లక్ష్మి కుమారి ఉన్నారు.

# రంగా స్ఫూర్తితో గుడివాడలో రౌడీయిజాన్ని అంతం చేస్తా

## - టీడీపీ కార్యకర్తలకు అండగా నిలబడతా

## - దేనికైనా సిద్ధమని మాజీ ఎమ్మెల్యే రావి

## - పట్టణంలో ఘనంగా రంగా వర్ధంతి వేడుకలు

**(విన్యూస్, గుడివాడ):** మాజీ ఎమ్మెల్యే దివంగత వంగవీటి మోహనరంగా స్ఫూర్తితో గుడివాడలో రౌడీయిజాన్ని అంతం చేస్తానని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు హామీ ఇచ్చారు. సోమవారం గుడివాడలో దివంగత వంగవీటి మోహనరంగా వర్ధంతి కార్యక్రమాన్ని పార్టీ నేత పంద్రాజు సాంబశివరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఏజీకే మున్సిపల్ ఉన్నత పాఠశాల సెంటర్ లో మాజీ ఎమ్మెల్యే రావి విలేఖర్లతో మాట్లాడుతూ. రంగా వర్ధంతి కార్యక్రమానికి పెద్ద ఎత్తున టీడీపీ నేతలు, కార్యకర్తలు తరలివచ్చారు. రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దివంగత వంగవీటి మోహనరంగా ఒక సామాజిక వర్గానికి చెందిన నాయకుడు కాదని, ఆయన అందరివాడని తెలిపారు. రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన వర్గాల కోసం దివంగత రంగా పోరాడారని గుర్తుచేశారు. రంగా స్ఫూర్తితో గుడివాడలో రౌడీయిజాన్ని అంతం చేస్తానని మాటిస్తున్నానన్నారు. గుడివాడలో గడ్డం గ్యాంగ్ దౌర్జన్యాలు పెరిగిపోయాయన్నారు. అయినప్పటికీ తెలుగుదేశం పార్టీ ఎంతో సంయమనం పాటిస్తోందన్నారు. తెలుగుదేశం పార్టీని తప్పుదోవ పట్టిస్తూ రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇటువంటి వాటన్నింటినీ ఎదుర్కోవడానికి తాను సిద్ధంగా ఉన్నానని హెచ్చరించారు. ఎమ్మెల్యే కొడాలి నాని తన అనుచరులతో, తనను చంపించేందుకు చేస్తున్న




ప్రయత్నాలను ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటానని సవాల్ విసిరారు. గతంలో ఎంతగా దుర్భాషలాడినా పట్టించుకోలేదన్నారు. తనను ఈ స్థాయిలో మాట్లాడే పరిస్థితిని తీసుకువచ్చింది కొడాలి నాని అని తెలిపారు. గుడివాడలో గడ్డం గ్యాంగ్ ను తరిమి తరిమి కొడతానన్నారు. రౌడీయిజానికి ఎదురు నిలిచి పోరాడిన మహనీయుడు రంగా వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించేందుకు వచ్చామన్నారు. మా పని మేం చేసుకుంటున్నామన్నారు. మళ్ళీ ఇంకోసారి తెలుగుదేశం పార్టీ కార్యకర్తల జోలికి గడ్డం గ్యాంగ్ వస్తే నాలుకలు కోస్తామన్నారు. పోలీస్ వ్యవస్థ జగన్మోహనరెడ్డికి ఊడిగం చేస్తోందన్నారు. తనకు ఫోన్లు చేసి చంపుతామని బెదిరించిన విషయం గుడివాడ డీఎస్పీకి స్వయంగా చెప్పానన్నారు. అయినప్పటికీ పోలీసులు ప్రేక్షక పాత్రకే పరిమితమయ్యారన్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే పరిస్థితిని తెచ్చారన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఏం జరిగినా తాను అండగా నిలబడతానన్నారు. అవసరమైతే దేనికైనా సిద్ధపడతానని హెచ్చరించారు. గడ్డం గ్యాంగ్ మనుషులే తమపై పెట్రోల్ బాంబ్ లు వేశారన్నారు. కొడాలి నాని మాత్రం తనకు సంబంధం లేదని మాట్లాడుతున్నాడన్నారు. సంబంధం లేనపుడు గడ్డం గ్యాంగ్ ను ఎలా పోషిస్తున్నాడని కొడాలి నానిపై మాజీ ఎమ్మెల్యే రావి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాల్జి, ముళ్ళపూడి రమేష్ చౌదరి, పోలాసి ఉమామహేశ్వరరావు, కంచర్ల సుధాకర్, యార్లగడ్డ సుధారాణి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి వ్రతములు

**(విన్యూస్, హనుమాన్‌జంక్షన్):** హనుమాన్ జంక్షన్ లోని ప్రసిద్ధ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం పెద్ద ఎత్తున భక్తులు వెంకటేశ్వర స్వామి వ్రతములు నిర్వహించారు. ఫౌండర్ ట్రస్టీ కాకాని బాబు అరుణ దంపతులు వ్రతంలో కూర్చున్న భక్తులకు వ్రతానికి కావలసిన పూజ సామాగ్రిని స్వయంగా అందజేశారు. అలాగే జనవరి ఆరవ తారీఖున వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వారి వ్రతములు జరుగుతాయని భక్తులు వచ్చి పూజా కార్యక్రమాలు నిర్వహించవచ్చని పూజకు



కావలసిన సామాగ్రి తామే ఉచితంగా అందిస్తామని కాకాని,అరుణ తెలిపారు. ఈ కార్యక్రమంలో తవ్వా పూర్ణచంద్రావు, దేవాలయ అర్చకులు చక్రవధానుల సీతారామాచార్యులు తదితరులు పాల్గొన్నారు. అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# స్వామి వారి జన్మ నక్షత్రం నాడు దాతల సహకారం తో ప్రతి నెల మహా అన్న సమారాధన : శ్రీమాన్ మారేపల్లి శ్రీనివాసాచార్యులు



**(విన్యూస్, హనుమాన్ జంక్షన్) :** అన్నం పరబ్రహ్మ స్వరూపమని అటువంటి అన్న దానం చేసినవారికి, చేయించిన వారికి స్వర్గ ప్రాప్తి లభిస్తుందని హనుమాన్ జంక్షన్ మహా విష్ణు లోక కళ్యాణ సమితి అధ్యక్షులు మారేపల్లి శ్రీనివాసచార్యులు అన్నారు. మహా విష్ణు లోక కళ్యాణ సమితి ఆధ్వర్యంలో సోమవారం హనుమాన్ జంక్షన్ ఆర్టీసీ బస్టాండ్ వద్ద 785 మంది భక్తులకు అన్న సమారాధన నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి జన్మ నక్షత్రం శ్రవణా నక్షత్రం సందర్భంగా దాతల సహకారంతో గత నాలుగు నెలలుగా ఈ మహా యజ్ఞాన్ని ప్రతినెలా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ముంజులూరు శ్రీనివాసరావు, బొచ్చ సత్యనారాయణ,లంక ప్రసాదరావు, మల్లిన చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# మంగళవారం ఎర్రగొండపాలెం కి సీఎం

**(వి న్యూస్ మార్కాపురం):** ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్మోహన్ రెడ్డి రేపు యర్రగొండపాలెం రానున్నారు. ఈ సందర్భంగా మంత్రి కార్యాలయం సోమవారం వెల్లడించింది. మంగళవారం ఉదయం యర్రగొండపాలెంలో మంత్రి సురేష్ ను పరామర్శించేందుకు సీఎం జగన్ వస్తున్నట్లు వారు వెల్లడించారు. మంత్రి సురేష్ తల్లి థెరిస్సమ్మ మృతి చెందిన నేపథ్యంలో ఆయన కుటుంబాన్ని పరామర్శించేందుకు సీఎం జగన్ వస్తున్నట్లు వారు తెలిపారు. అందుకు సంబందించిన షెడ్యూల్ వెల్లడించాల్సి ఉంది.

# ఉర్దూ పాఠశాలోవిద్యార్థులకు ట్యాబ్ లు పంపిణీ




**(వి న్యూస్,రాయచోటి ):** రాయచోటి మున్సిపాలిటీ పరిధి లోని 13 వ వార్డ్ లో ఉన్న జెడ్పీ ఉర్దూ పాఠశాల లో ఎమ్మెల్యేశ్రీకాంత్ రెడ్డి ఆదేశాల మేరకు సీ.ఎం.జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా 8 వ తరగతి విద్యార్థులకు ట్యాబ్ లు, సీ.ఈ.డీ.ఎం.పుస్తకాలు పంపిణీ చేసన్తా పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్య పరంగా ఇస్తున్న ప్రాధాన్యత ఈ దేశం లో ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం చేయలేదు. మన ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి రాయచోటి కి మహిళ ఉర్దూ కళాశాల మంజూరు చేయించి , నాడు – నేడు కార్యక్రమం ద్వారా నియోజకవర్గం లో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల రూపులు మార్చారు.కావున అందరూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆశిస్తున్నట్టు తెలిపిన మన 13 వ వార్డ్ కౌన్సిలర్, వై.యెస్.ఆర్.సీ.పీ.నాయకులు ఫయాజ్ అహమ్మద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వామి వారి జన్మ నక్షత్రం నాడు దాతల సహకారం తో ప్రతి నెల మహా అన్న సమారాధన - శ్రీమాన్ మారేపల్లి శ్రీనివాసాచార్యులు



**(విన్యూస్, హనుమాన్‌జంక్షన్):** అన్నం పరబ్రహ్మ స్వరూపమని అటువంటి అన్న దానం చేసినవారికి, చేయించిన వారికి స్వర్గ ప్రాప్తి లభిస్తుందని హనుమాన్ జంక్షన్ మహా విష్ణు లోక కళ్యాణ సమితి అధ్యక్షులు మారేపల్లి శ్రీనివాసచార్యులు అన్నారు. మహా విష్ణు లోక కళ్యాణ సమితి ఆధ్వర్యంలో సోమవారం హనుమాన్ జంక్షన్ ఆర్టీసీ బస్టాండ్ వద్ద 785 మంది భక్తులకు అన్న సమారాధన నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి జన్మ నక్షత్రం శ్రవణా నక్షత్రం సందర్భంగా దాతల సహకారంతో గత నాలుగు నెలలుగా ఈ మహా యజ్ఞాన్ని ప్రతినెలా నిర్వహిస్తు న్నారు. ఈ కార్యక్రమంలో ముంజులూరు శ్రీనివాసరావు, బొచ్చు సత్యనారాయణ,లంక ప్రసాదరావు, మల్లిన చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.


## V స్మార్ట్ యాడ్స్

**Insurance**

యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా అన్ని రకాల వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించబడును. ఇన్సూరెన్స్ చేయించుకోదలచిన వారు సంప్రదించండి: టి.సి.ఎన్ శ్రీనివాస్. 9246761404 08672-221097

**LOANS**

HOME LOANS BUSINESS LOANS... PLEASE CONTACT: 9399936609

వి స్మార్ట్ యాడ్స్ కేవలం రూ.100/-లకే స్మార్ట్ యాడ్..

సంప్రదించండి 9848667347

**LOANS**

పర్సనల్ లోన్స్, బిజినెస్ లోన్స్, అగ్రికల్చర్ లోన్స్, ఎడ్యుకేషన్ లోన్స్ అన్ని రకాలలోన్స్ 2 రోజుల్లో ఇప్పించబడును. వడ్డీ 50 పైసలు. 1 లక్ష నుంచి 50లక్షల వరకు ఇవ్వబడును. కావల్సిన వారు సంప్రదించండి: 7095129660

**మస్కిటో డోర్స్&విండోస్**

చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్... అల్యూమినియమ్ మస్కిటో డోర్స్&విండోస్ తయారు చేయబడును. మరియు రిపేర్ చేయబడును. సంప్రదించండి: చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్ గొడుగుపేట-మచిలీపట్నం సెల్:9182197822 9121605277

**తక్కువధరకే ప్రకటనలు**

ఇల్లు/స్థలం అమ్మలన్నా, కొనాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా, ఉద్యోగం కావాలన్నా, ఉద్యోగులు కావాలన్నా తక్కువ ధరతో విన్యూస్‌లో ప్రకటన ఇచ్చి నిశ్చింతంగా ఉండండి. మరిన్ని వివరాలకు సంప్ర: 9848667347

**LOANS**

BUSINESS LOANS MORTIGAGE LOANS CONTACT: 9491624334

**అమ్మబడును**

మచిలీపట్నం శివారు రాడార్ కేంద్రం దగ్గర కళ్యాణీటౌన్‌షిప్‌లో 300గజాల ఫ్లాట్ అమ్మబడును. కావల్సిన వారు సంప్రదించండి: సెల్: 7032931205 సంప్రదించు వేళలు: ఉదయం11 - 2పిఎం








**వంట మనిషి కావలెను**

మచిలీపట్నం జల్లువారితోట డీమార్టు వెనుక నలుగురు గల కుటుంబంనకు వంట మనిషి కావలెను. (నాన్‌వెజ్) సంప్రదించండి: (ఉదయం10 నుంచి2గంటల) సెల్:7032931205




**రత్నం కంప్యూటర్స్**

వేసవి ప్రత్యేక కంప్యూటర్ కోర్సులు. 20సం॥ల అనుభవం గల కంప్యూటర్ శిక్షణ సంస్థ. డైరెక్టర్ చే నడపబడు సంస్థ. మావద్ద ప్రత్యేక శ్రద్ధతో కంప్యూటర్ కోర్సులు నేర్పబడును. M.S. OFFICE D.T.P., TALLY.ERP9., INTERNET - CONCEPTS HARD WARE. ఉదయం 8గం॥ల నుంచి రాత్రి 8 గం॥ల వరకు పిల్లలకు ప్రత్యేక బ్యాచ్‌లు కలవు. కంప్యూటర్ హార్డ్‌వేర్ చేయబడును. నేర్పబడును. రత్నంకంప్యూటర్స్, జవ్వారుపేట, వాణీహాస్పటల్ ఎదురుగా.మచిలీపట్నం. సంప్రదించండి: 9885789811





# మంత్రి సురేష్ కు మాతృవియోగం.

## - సురేష్ మాతృమూర్తి థెరీసమ్మ కన్నుమూత

## - జార్జి విద్యాసంస్థల చైర్ పర్సన్ థెరీసమ్మ ఇక లేరు



**(వి న్యూస్ మార్కాపురం):** రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మాతృమూర్తి ఆదిమూలపు థెరీసమ్మ (85) సోమవారం కన్నుమూశారు. కొద్దిరోజులుగా హైదరాబాద్ లోని ఒక ప్రయివేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఆమె తెల్లవారుజామున 1:30 నిముషాలకు (తెల్లవారితే సోమవారం) తుదిశ్వాస విడిచారు. థెరీసమ్మకు 5 మంది సంతానం కాగా వారిలో ఇద్దరు కుమారులైన డాక్టర్ ఆదిమూలపు సురేష్ రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్నారు. రెండో కుమారుడు డాక్టర్ సతీష్ జార్జి విద్యాసంస్థల కార్యదర్శి గా ఉన్నారు. ఉపాధ్యాయ వృత్తితో వేలాదిమంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన ఆమెతో పాటు భర్త స్వర్గీయ డాక్టర్ శామ్యూల్ జార్జిలు అంచలంచెలుగా విద్యాసంస్థల అధినేతల వరకు ఎదిగి ప్రకాశం జిల్లాలో మొట్టమొదటి ఇంజనీరింగ్ కళాశాలను మార్కాపురంలో నెలకొలిపారు. స్వర్గీయ డాక్టర్ శామ్యూల్ జార్జి పశ్చిమ ప్రాంత విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. థెరిసమ్మ మార్కాపురం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పని చేశారు. ఈ పాఠశాల అభివృద్ధికి థెరిసమ్మ ఎనలేని కృషి చేశారు. ఉపాధ్యాయ వృత్తితో విశేష సేవలు అందించారు. అటు కర్నూలు జిల్లాలో, ఇటు ప్రకాశం జిల్లాలో విద్యాసంస్థల ను నెలకొల్పి విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించి జిల్లాలో ఆదర్శంగా నిలిచారు. ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతంలో నర్సింగ్, బీఫార్మసీ, ఇంజనీరింగ్ విద్యను అందుబాటులోకి తీసుకువచ్చి ఎంతోమంది విద్యార్థుల విద్యాభివృద్ధిలో కీలకపాత్ర పోషించారు. డాక్టర్ శ్యామ్యూల్ జార్జి మృతి తర్వాత విద్యాసంస్థల చైర్పర్సన్ గా థెరీసమ్మ ఇప్పటివరకు వ్యవహరిస్తున్నారు. గత కొద్దిరోజులుగా అనారోగ్యానికి గురైన ఆమె సోమవారం మృతి చెందారు. థెరిసమ్మ మృతితో అటు కర్నూలు ఇటు ప్రకాశం జిల్లాలో విషాద ఛాయలు అలమకున్నాయి.

# వృద్ధులను పరామర్శించిన మెజిస్ట్రేట్ లెనిన్ బాబు వృద్ధులకు అండగా ఉంటాం- డి.రాంబాబు




**(విన్యూస్, విజయవాడ):** గుణదలలోని అమ్మ ఓల్డ్ ఏజ్ హోమ్ అండ్ హోమ్ కేర్ నర్సింగ్ సర్వీసెస్ ను ఆరవ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ జి.లెనిన్ బాబు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా అమ్మ ఓల్డ్ ఏజ్ హోమ్ లో ఉన్న వృద్ధులను పరామర్శించి, వాళ్ళ క్షేమ సమాచార వివరాలను అడిగి తెలుసుకున్నారు. అమ్మ ఓల్డ్ ఏజ్ హోమ్ నిర్వాహకులు రాంబాబు మమ్ముల్ని తల్లిదండ్రులుగా,కన్న బిడ్డలాగా చూసుకుంటున్నారని వృద్ధులు మెజిస్ట్రేట్ లెనిన్ బాబు కు వివరించారు. ఎటువంటి సమస్య వచ్చినా తమను సంప్రదించవచ్చని వృద్ధులకు మెజిస్ట్రేట్ లెనిన్ బాబు భరోసా ఇచ్చారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమ్మ ఓల్డ్ ఏజ్ హోమ్ లో ఉన్న వృద్ధులను సందర్శించడం జరిగిందని, వాళ్ల క్షేమ సమాచారాల వివరాలను తెలుసుకున్నామని వెల్లడించారు. అమ్మ ఓల్డ్ ఏజ్ హోమ్ నిర్వాహకులు రాంబాబు ఆధ్వర్యంలో వృద్ధులను సంరక్షించుటమే కాకుండా పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు. వృద్ధులకు ఆరోగ్య సమస్యలు ఏమైనా ఉంటే తమను సంప్రదించవచ్చని వారు కోరారు. మండల న్యాయ సేవా అధికార సంస్థ సాల్మన్ జయ కుమార్ మాట్లాడుతూ నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు మండల న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా అమ్మ ఓల్డ్ ఏజ్ హోమ్ ను సందర్శించడం జరిగిందని వారు చెప్పారు. మండల న్యాయ సేవా సంస్థ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వారు పేర్కొన్నారు.అనంతరం అమ్మ ఓల్డ్ ఏజ్ హోమ్ అండ్ హోమ్ కేర్ నర్సింగ్ సర్వీసెస్ నిర్వాహకులు డి.రాంబాబు మాట్లాడుతూ తమ వృద్ధాశ్రమం కు మెజిస్ట్రేట్ లెనిన్ బాబు రావటం సంతోషంగా ఉందని అన్నారు. వృద్ధులకు భరోసా ఇవ్వటానికి జిల్లా న్యాయమూర్తులు, హైకోర్టు న్యాయమూర్తులు, ప్రజాప్రతినిధులు విచ్చేస్తున్నారని వివరించారు. అలాగే మండల న్యాయ సేవ అధికార సంస్థ సేవలు ఎనలేనివని ఆయన కొనియాడారు. తదనంతరం మెజిస్ట్రేట్ లెనిన్ బాబుకు దుస్సాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఓల్డ్ ఏజ్ హోమ్ అధ్యక్షులు డి.సుధీర్ కుమార్, న్యాయవాదులు కె.శివయ్య, ఎమ్.ఇజ్రాయిల్, కోర్టు సిబ్బంది, మాచవరం ఎస్ఐ తదితరులు పాల్గొన్నారు.


# 36 డివిజన్ లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి



**(వి న్యూస్ మచిలీపట్నం):** మచిలీపట్నం నగరంలో క్లస్టర్ నెంబర్ 6 డివిజన్ 36 లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి అక్కు మహంతి రాజా, డివిజన్ ఇంచార్జి మురాల. ప్రసాదు. బూత్ ఇంచార్జ్. మస్తాన్ జానీ , ఎన్ . రవికుమార్ , గడ్డం రవికుమార్ , వన్నం రెడ్డి ప్రసాద్‌హో, పులవర్తి నటరాజ్ , మొదలగు వారు పాల్గొన్నారు.

# కాపులకు అన్యాయం చేసిన వారికి ఎన్నికల్లో బుద్ధి చెప్తాం: కొట్టె

## -కాపులకు,బిసిలకు అండగా కాపుసంక్షేమ సేన




**(విన్యూస్ –మచిలీపట్నం):** కాపులకు అన్యాయం చేసిన వారు ఎవరైనా ఏపార్టీ వారైనా రానున్న ఎన్నికల్లో బుద్ధి చెబుదామని కాపు సంక్షేమ సేన రాష్ట్ర కార్యదర్శి కొట్టె వెంకట్రావు పిలుపునిచ్చారు. వంగవీటి మోహనరంగా 34వ వర్ధంతి సందర్భంగా స్థానిక రేవతి సెంటర్లోని రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాపులకు, బిసిలకు అన్యాయం జరిగితే కాపు సంక్షేమ సేన అండగా ఉంటుందని కాపు సంక్షేమ సేన రాష్ట్ర కార్యదర్శి కొట్టె వెంకట్రావు పేర్కొన్నారు. 1988 నుంచి తాము రంగా జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఎన్నికల్లో కాపు ఓట్లు కోసం వస్తున్నారని వారిని గమనించాలని పేర్కొన్నారు. రంగా విగ్రహం ఏర్పాటు చేసిన దిమ్మ కూల్చేసేందుకు యత్నించిన నాయకులు నేడు ర్యాలీలు పెట్టి రంగా విగ్రహాలకు పూలమాలలు వేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. అలాగే మరో నాయకుడు కాపులు కలుసుకుంటే, సమావేశాలు ఏర్పాటు చేసుకుంటే సహించలేని ఆ నాయకుడు కూడా నాయకుల్ని వెంటేసుకుని రంగా విగ్రహాలకు పూలమాలలు వేసేందుకు ఉత్సాహ పడుతున్నాడని విమర్శించారు. ఏ పార్టీ వారైనా ఎవరు అయినా కాపులకు అన్యాయం చేశారో వారికి రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పి తీరదామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాపు సంక్షేమ సేన నాయకులు చలమలశెట్టి ఫణీంద్ర, క్రోవి పాండురంగారావు, వాలిశెట్టి సుధాకర్, పురం పాండురంగారావు, పినిచెట్టి నిరంజనరావు, నూకల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతికి దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లు

**(వి న్యూస్ -మచిలీపట్నం ):** సంక్రాంతికి దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లు ప్రకటించింది. జనవరి నెలలో ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. మచిలీపట్నం టు కర్నూలు సిటీ వారానికి 3 రోజులు, మచిలీపట్నం టు తిరుపతి ట్రైన్ వారానికి నాలుగు రోజులు (సోమ, మంగళ, బుధ, శుక్ర), ప్రతి ఆదివారం మచిలీపట్నం టు సికింద్రాబాద్ కూ, విజయవాడ టు నాగారసోల్ శుక్రవారం, కర్నూలు టు లింగంపల్లి వారానికి మూడు రోజులు, పూణే టు తిరుపతి వారానికి ఒక రోజు నడుస్తాయన్నారు.

# రాధా రంగ మిత్ర మండలి ఆధ్వర్యంలో రంగాకి నివాళులు



**(వి న్యూస్ మచిలీపట్నం):** సోమవారం ఉదయం 12 గంటలకు పేదల పాలిట పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కీర్తిశేషులు వంగవీటి మోహన్ రంగాహొహొ34వ వర్ధంతి సందర్భంగా రాధా రంగా మిత్రమండలి కృష్ణా జిల్లా అధ్యక్షులు బుల్లెట్ ధర్మారావు ఆధ్వర్యంలో మచిలీపట్నం స్థానిక రేవతి సెంటర్ నందు ఘనంగా నిర్వహించినారు. ముందుగా సోడిశెట్టి బాలాజీ రావు ,హొకూ నపరెడ్డి శ్రీనివాస్ , గజమాలతో రంగా , విగ్రహాన్ని అలంకరించి నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమమునకు ప్రముఖ న్యాయవాది ,హొసోడిశెట్టి బాలాజీ రావు ,హొకూనప రెడ్డి శ్రీనివాస్ , కొట్టే వెంకట రావు ,హొలంకిశెట్టి నీరజ , ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సోడిశెట్టి బాలాజీ మాట్లాడుతూ కృష్ణాజిల్లా కి రంగా పేరు పెట్టించలేని వారు సోమవారం రంగా వర్ధంతి కార్యక్రమాలు చేయటం దుర్మార్గమని చెప్పినారు. అలాగే కూనపరెడ్డి శ్రీనివాస్ (అడ్వకేట్) మాట్లాడుతూ ఆనాడు ఈ విగ్రహం ఏర్పాటుకు కొంతమంది స్వార్థపరులు విగ్రహ కమిటీ సభ్యులును కట్టనివ్వకుండా ఎన్నో ఇబ్బందులు గురిచేసినారని వారెవరో బందరు ప్రజలందరికీ తెలుసు అని మాట్లాడుతూ వారికి రేపు ఎన్నికలలో తగిన బుద్ధి చెప్తారని తెలిపారు. ఈ సందర్భంగా బుల్లెట్ ధర్మారావు మాట్లాడుతూ ఆనాడు ఈ విగ్రహం ఏర్పాటుకు కొంతమంది స్వార్థపరులు ఎన్ని కుట్రలు చేసినా మాకు అండగా సోడిశెట్టి బాలాజీ , కూనపరెడ్డి శ్రీనివాస్ , మాదివాడ శ్రీనివాస్ పెరుమాళ్ళుహొహొ(వాసు) వాళ్ల సహకారంతో ఈ విగ్రహం ఏర్పాటు చేయడం జరిగినది అందరికంటే ముఖ్యంగా కీర్తిశేషులు అంబటి బ్రాహ్మణయ్య , కూడా మాకు విగ్రహం ఏర్పాటుకు సహాయపడినారు. రాధా రంగా మిత్రమండలి ఎప్పటికీ ఈ నలుగురిని మర్చిపోమని తెలియజేసినారు. అలాగే రంగా అభిమానులు ఇంత మంది విచ్చేసినందుకు పేరుపేరునా బుల్లెట్ ధర్మారావు కృతజ్ఞతలు తెలియజేసినారు ఈ కార్యక్రమంనకు మత్తి వెంకటేశ్వరరావు, తలారి నాగమల్లేశ్వరరావు, వెన్న నాగపని, వన్నెంరెడ్డి జయరాం,కటకం ఆంజనేయులు,మట్టా దత్తుడు, పీవీ పన్నికుమార్, కాసాని భాగ్యరావు, గుడిసేవ విజయకుమార్, చిన్నాపురం రాధారంగా మిత్ర మండలి నాయకులు రంగా అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఘన నివాళులు అర్పించారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగా వర్ధంతి




**(వి న్యూస్ మచిలీపట్నం):** సోమవారం వంగవీటి మోహన రంగా వర్ధంతి సందర్భంగా మచిలీపట్నం స్థానిక చిలకలపూడి లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన బిజెపి నాయకులు పంతం వెంకట గజేంద్రరావు. తోట రంగనాథరావు. చలమల శెట్టి రామకృష్ణ పుప్పాల రామాంజనేయులు( రాము) వి. వేములపల్లి వెంకటరమణ నాగలింగం అయోధ్య రామచంద్రరావు (రాము )కంబాల శంకర్ బాబు. నరహరిశెట్టి సీతయ్య నాయుడు తదితరులు నివాళులు అర్పించారు.

# అంబెడ్కర్ పెరియార్ ల ఆశయసాధనలో అసువులుబాసిన ప్రజానేత రంగా: జక్కా శ్రీనివాస్



**(వి న్యూస్,పొన్నూరు):** “డా” బి.ఆర్ అంబెడ్కర్ ఆశయమైన పేద బడుగు బలహీన వర్గాల శ్రేయ్యసుకు జీవితపర్యంతం పాటుపడి, పెరియార్ నినదించిన ఆత్మగౌరవ బావుటాను ఎగురవేసి నాటి ప్రభుత్వపు అణచివేతలపై తిరుగుబాటు చేసిన ప్రజానేత రంగా అని, ఊపిరి ఉన్నంతవరకూ అంబెడ్కర్– పెరియార్ ఆశయసాధనకు పరితపించారని, రంగా ప్రజాబలానికి అడ్డుకట్ట వేసేందుకు విఫలప్రయత్నాలెన్నో చేసిన నాటి పాలక ప్రభుత్వం, వ్యవస్థలన్నిటినీ ఉపయోగించి రంగాను అత్యంత పాశవికంగా చంపేసిందని, ఇందులో మరో ఆలోచనకు తావులేదని” పొన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జక్కా శ్రీనివాస్ అన్నారు. సోమవారం స్వర్గీయ రంగా 34 వ వర్ధంతిని పురస్కరించుకుని పొన్నూరు నియోజకవర్గ పరిధిలోని కసుకర్రు , కట్టెంపూడి గ్రామాల్లో స్వర్గీయ రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన జక్కా శ్రీనివాస్ – “రాష్ట్రం చుసిన ముగ్గురు ప్రజానాయకుల్లో రంగా అగ్రగణ్యుడని, రాష్ట్ర రాజకీయ ముఖచిత్రాన్ని అయన ప్రభావితం చేసినట్టు మరెవరూ చెయ్యలేదని, నేడు రాజకీయ పార్టీలన్నీ అయన జపం చేస్తున్నాయని” అన్నారు. ఈకార్యక్రమంలో గుమ్మడి దీనబాబు, పక్కేల సాంబయ్య, కమ్మేల అమర్, సూరిశెట్టి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వంగవీటి మోహన రంగా 34 వర్ధంతి లో పాల్గొన్న మంత్రి జోగి, మచిలీపట్నం ఎంపీ




**(వి న్యూస్ గూడూరు):** వంగవీటి మోహన్ రంగా 34 వ వర్ధంతి సందర్భంగా గూడూరు మండల పార్టీ శ్రేణులు అనేక కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత విజయవాడ మచిలీపట్నం జాతీయ రహదారి పై ఉన్న చిట్ట గూడూరు గ్రామం నుంచి భారీ బైక్ ర్యాలీతో జోహార్ వంగవీటి మోహన్ రంగా అంటూ నినాదాలు చేస్తూ మంత్రి జోగి రమేష్ ని ఎంపీ బాలశౌరి ని తోడుకొని వచ్చారు. అనంతరం గూడూరు సెంటర్లో ఉన్న స్వర్గీయ వంగవీటి మోహన రంగా విగ్రహానికి భారీ పూలమాలలు వేసి మంత్రి జోగి రమేష్ , ఎంపీ వల్లభనేని బాలశౌరి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు , పెద్ద సంఖ్యలో రంగా అభిమానులు పాల్గొన్నారు.

# జనసేన ఆధ్వర్యంలో రంగాకి నివాళులు




**(వి న్యూస్ మచిలీపట్నం):** సోమవారం మచిలీపట్నం నియోజకవర్గ పరిధిలోని పలు కూడళ్లలో ఏర్పాటుచేసిన కీర్తిశేషులు వంగవీటి మోహన రంగహొహొ34 వ వర్ధంతిని పురస్కరించుకొని జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఇన్చార్జి బండి రామకృష్ణ, జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లంకిశెట్టి బాలాజీ వివిధ స్థాయిలో ఉన్న జనసేన పార్టీ నాయకులు డివిజన్ ఇన్చార్జులు రంగ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యుదయం కోసం పోరాడిన మహనీయుడు వంగవీటి మోహనరంగఅని కార్మిక కర్షక సమస్యలపై అనునిత్యం ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారానికి తనదైన శైలిలో పరిష్కారం మార్గం చూపేవారని అటువంటి నాయకుడుని కోల్పోవడం దురదృష్టకరమని అన్నారు. జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ రంగా ఆశయాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని ప్రాంతీయ బేధం లేకుండా ప్రతి ఒక్కరి గుండెల్లో స్థానం సంపాదించుకున్న ఏకైక నాయకుడు రంగ అని 47 సంవత్సరాల చిన్న జీవితంలో ఎనలేని కీర్తి ప్రతిష్టలు ఆయనకు మాత్రమే సొంతమని అటువంటి మహనీయుడి ఆశయాలు కొనసాగాలంటే జనసేన పార్టీని ఆదరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డం.రాజు, కొండ, వడ్డీచిరంజీవి, పినిశెట్టి వేణు, వాసు, కుమారి,మీరా సుదర్శన్, గుణంవాసు,రాజు, మణిబాబు, ఉచా చంటి, తోట రాజేష్, సోమేష్,గంపల కృష్ణ, శ్రీకాంత్, పృధ్వి, బడేటివెంకట రమణ, హరి,గణేష్, రాం జ్యోతి, శాయాన శివ, మణికంఠ మైకేల్ చక్రి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# పెడనలో రంగా కు నివాళులు అర్పించిన కేపీ



**(వి న్యూస్ పెడన):** జోహార్ వి ఎమ్ రంగ, కంచడం గ్రామంలో, వంగవీటి మోహనరంగా వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న, పెడన నియోజకవర్గం ఇంచార్జ , రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి కాగిత కృష్ణ ప్రసాద్ , పెడన మండలం పార్టీ అధ్యక్షులు శలపాటి వీర ప్రసాద్, ప్రధాన కార్యదర్శి శీరం ప్రసాద్, మచిలీపట్నం పార్లమెంట్ కార్యనిర్వహణ కార్యదర్శి ఉమ్మడిశెట్టి శ్రీరామ్మూర్తి, బంటుమిల్లి మండలం అధ్యక్షులు కూనపురెడ్డి వీరబాబు, ప్రధాన కార్యదర్శి బొర్రా కాశి, జోగి గౌరీ శంకర్, పెనంటి రత్తయ్య, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, వంగవీటి మోహన రంగా కి నివాళులర్పించారు..

# అనర్హత పెన్షన్లపై చర్చ



**(వి న్యూస్,పెడన):** రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మాత్యులు జోగి రమేష్ ఆదేశముల మేరకు సోమవారం పెడన పురపాలక సంఘ ఛైర్ పర్సన్ బళ్ళజ్యోత్స్న రాణి గంగయ్య ఆధ్వర్యంలో కొంత మంది పెన్షన్లు పొందుటకు అనర్హులుగా గుర్తించి వారి వివరములను పురపాలక సంఘమునకు పంపిన మీదట ఛైర్ పర్సన్ వారి ఛాంబర్ నందు సమావేశము ఏర్పాటు చేయటమైనది. ఈ సమావేశము నందు 17వ వార్డు కౌన్సిలర్ మెట్ల గోపీ ప్రసాద్, పురపాలక సంఘ కమీషనరు ఎమ్. అంజయ్య, సీనియర్ అసిస్టెంట్లు కె.డి.ఎస్. సుందరం , పామర్తి వెంకటేశ్వరరావు , వార్డు సచివాలయ అడ్మిన్లు, రెవెన్యూ సెక్రటరీలు పాల్గొన్నారు.

# అన్యాయానికి గురయ్యే వారికి అండగా నిలవడమే రంగాకు ఇచ్చే ఘనమైన నివాళి -మండలి



**(వి న్యూస్ అవనిగడ్డ):** సమాజంలో అన్యాయానికి గురయ్యే వారికి అండగా నిలవటమే వంగవీటి మోహనరంగాకు ఇచ్చే ఘనమైన నివాళి అని మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్ అన్నారు. కృష్ణాజిల్లా అవనిగడ్డలో టీడీపీ ఆధ్వర్యంలో రంగా వర్ధంతి ఘనంగా జరిగింది. రంగా చిత్రపటానికి బుద్ధప్రసాద్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. సమాజంలో అన్యాయానికి గురవుతున్న వారికి, బాధాతప్త హృదయంతో ఉన్నవారికి అండగా నిలిచిన యోధుడు అన్నారు. రంగా కుమారుడు రాధాకు భగవంతుడు అన్ని విధాల అండగా ఉండాలని తన ఉన్నతకి అందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు.

# రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము కి స్వాగతం



**(వి న్యూస్ మార్కాపురం):** రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము కి సుండిపెంటలోని హెలిపాడ్ వద్ద స్వాగతం పలికిన శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి , మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి.

Owned by EDITOR and Publisher: PREM NATH THOKALA, 26/152, Buttaipet, Machilipatnam, Krishna Dist.,Printed at Sri Lakshmi Ofset Printer binders, D.no : 32-26-126/13, opp BSNL Bhavan, Chuttagunta, Vijayawada-4. ph:08672 227347.,cell 9848667347 - RNI NO: APTEL/2015/65279